



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :88 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ గురువారం 08 జనవరి 2026




# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

- సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చన్న చంద్రబాబు

-కొందరు మాట్లాడుతున్న మాటలు తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్య

-రెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచొద్దని హితవు -వైసీపీ అక్రమాలపై దర్యాప్తు చేస్తున్నామని వెల్లడి

-రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపాటు

ఏపీ సీఎం చంద్రబాబు ఈరోజు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తెలంగాణతో నీటి వివాదాలపై సున్నితంగా, స్పష్టంగా స్పందించారు.గోదావరి నదిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చని చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పడం సరికాదని, నీటి విషయంలో రాజకీయాలు చేయొద్దని తెలంగాణను కోరారు. “తెలుగు జాతి ఒక్కటే... ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. రెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచుకుని ఇతరులు ఆనందించే పరిస్థితి రావొద్దు“ అని హితవు పలికారు.కొందరు మాట్లాడుతున్న మాటలు వింటుంటే... ఆ రాజకీయాలేమిటో తనకే అర్థం కావడం లేదని చంద్రబాబు అన్నారు. గోదావరి నది పైభాగంలో దేవాదుల ఉందని... దేవాదుల నుంచి నీళ్లు వస్తే కింద ఉన్న పోలవరానికే వస్తాయని, కిందికి వచ్చే నీళ్లకు అభ్యంతరం చెబితే అర్థమేమీ ఉండదని అన్నారు. తాము ఎప్పుడూ దేవాదులకు వ్యతిరేకం కాదని, తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు కడుతున్నప్పుడు కూడా అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు.

4

# 'ఐబొమ్మ' రవి బెయిల్ పిటిషన్ కొట్టివేత

-బెయిల్ కోసం నాంపల్లి కోర్టులో రవి పిటిషన్

-రవికి విదేశీ పౌరసత్వం ఉందని కోర్టుకు తెలిపిన పోలీసులు

-బెయిల్ ఇస్తే విదేశాలకు పరారయ్యే అవకాశం ఉందని వెల్లడి




4

# ఇకపై పోటీ చేయను..

-రాజకీయాల నుంచి తప్పుకుంటా: కామినేని శ్రీనివాసరావు



4

# తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు.

## మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు..

విశాఖపట్నం,జనవరి7 : అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేక పోయిందని ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూడు రాజధానులంటూ ఐదేళ్ల కాలయాపన కారణంగా రాజధాని లేకుండా చేశారని అన్నారు. భూములు ఇచ్చిన రైతులను ఆగం చేశారని మండిపడ్డారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం అని అన్నారు.. ప్రాజెక్టుల



4

పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది.

# చిరు, ప్రభాస్ సినిమాల నిర్మాతలకు హైకోర్టులో ఊరట

టికెట్ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశం'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాలకు మేలు సింగిల్ బెంచ్ తీర్పు ఈ చిత్రాలకు వర్తించదని స్పష్టం చేసిన కోర్టు




4

# ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్..

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు

-తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి



4

# కరిచినా,కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి

వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న




4

వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హోంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది.

# 'ది రాజాసాబ్' టికెట్ ధర భారీగా పెంపు..

## -ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తాజా చిత్రం 'ది రాజాసాబ్' సినిమా ప్రీమియర్లు రేపు సాయంత్రం పడనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రీమియర్ షోలకు, టికెట్ ధరల పెంపుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపు సాయంత్రం 6 గంటలకు ప్రీమియర్ షోలు పడతాయి.ప్రీమియర్ షోలకు టికెట్ ధర రూ. 1000గా ఫిక్స్ చేశారు. రేపు సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చారు.




4



4

# ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

- జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపణ

-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు సర్పంచ్ ఎన్నికలు జరిగాయని వెల్లడి

-బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లను గెలుచుకుందని వెల్లడి

# సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా అయితే విలువైన వస్తువులు లాకర్లోలో భద్రపరచుకోండి

**-దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

అక్షర విజేత మంత్రాలయం: (కర్నూలు)సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సెలవులలో సొంతూళ్లకు వెళ్లే ప్రజలకు డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటికెళ్లే వారు వెళ్లే ముందు తప్పనిసరిగా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. పండుగ వేళ చాలామంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళ్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశముందన్నారు. దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పండుగకు ఊరెళు_న్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దన్నారు. ఇంట్లో ఎవరూ లేరని తెలియకుండా ఉండేందుకు రాత్రివేళ లైట్లు వెలిగేలా ఏర్పాటు చేసుకోవాలి.అపార్ట్మెంట్ల కాలనీ వాసులు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిది. భద్రత మరింత మెరుగుపడుతుంది.ప్రయాణాల్లో జాగ్రత్త: బస్సుల్లో ప్రయాణించేటప్పుడు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ప్రయాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహారం, పానీయాలను తిరస్కరించాలి.ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదన్నారు. బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షిత ప్రాంతాల్లో



భద్రపరుచుకోవడం ఉత్తమమన్నారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చని, తద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చన్నారు. నేరాల నివారణకు, అసాంఘిక శక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించడం ద్వారా సహకరించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు , జిల్లా ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎక్కడైనా అనుమానితులు కన్పిస్తే , అత్యవసర సమయంలో వెంటనే డయల్ 112 కు గాని , డయల్ 100 కు ఫోన్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఈ సూచనలు దొంగతనాల వంటి నేరాలను అరికట్టి, పండుగను ప్రశాంతంగా జరుపుకోవడానికి సహాయపడతాయని డిఐజి కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు.

# 50 రోజుల ఉద్యమం అమరావతిలో చేస్తుంటే ప్రభుత్వం ఇలానే మౌనంగా ఉండేదా?

**-ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నజేఏసీ మంత్రాలయం కన్వీనర్ మరియు బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అంబ్రేష్**

అక్షర విజేత ఎమ్మిగనూరు:వెనకబడ్డ ఆదోని ప్రాంతానికి జిల్లా హోదా ఇవ్వాలని 50 రోజులుగా కొనసాగుతున్న ప్రజా దీక్షలు ప్రభుత్వం మౌనం వీడాలివెనకబడ్డ ఆదోని ప్రాంతాన్ని జిల్లా చేయాలనే న్యాయమైన డిమాండ్‌తో గత 50 రోజులుగా ప్రజలు శాంతియుతంగా దీక్షలు, నిరసనలు చేపడుతున్నారు. అయితే ఇప్పటివరకు పాలకవర్గాల నుండి ఎటువంటి స్పష్టమైన స్పందన లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి ఉందన్న విషయం ప్రభుత్వానికీ తెలుసు. అయినా కూడా జిల్లా హోదా అంశంపై కాలయాపన చేయడం ప్రజల హక్కులను నిర్లక్ష్యం చేయడమే. ప్రజలు కోరేది దయ కాదు తమకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కు.ప్రభుత్వం వెంటనే ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి: మా ఆదోని ప్రాంతాన్ని జిల్లా చేయడంలో అడ్డంకి ఏమిటి 50 రోజుల ప్రజా దీక్షలపై అధికారిక స్పందన ఎందుకు లేదు జిల్లా హోదా నిర్ణయానికి స్పష్టమైన టైమ్‌లైన్ ఎందుకు ప్రకటించడంలేదు ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన పాలకులు, ప్రజల గొంతును వినాల్సిన బాధ్యత కలిగి ఉన్నారు. శాంతియుత ప్రజా ఉద్యమాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం.ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆదోని జిల్లా హోదాపై స్పష్టమైన



నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా గట్టిగా డిమాండ్ చేస్తున్నాం. స్పందన రాకపోతే, ఈ ఉద్యమాన్ని ఇంకా విస్తృతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేస్తున్నాం. జిల్లా హోదా మా హక్కు దయ కాదువెనకబడ్డ ఆదోని ప్రాంతానికి న్యాయం కావాలి

# అట్టాహసంగా ఏపీఎమ్మెస్ ఎంఈడిసి డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం

**-కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన డైరెక్టర్లు**

మంగళగిరి–అక్షరవిజేతఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లుగా ఎంపికైన వారందరూ బుధవారం బైపాస్ సర్వీసు రోడ్ లోని కళ్యాణ మండపంలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన డైరెక్టర్లైన అనంతరం రాపర్ల జగ్గారావు మీడియాతో మాట్లాడుతూ సాధారణ కార్యకర్తగా 20 సంవత్సరాల నుండి టిడిపి పార్టీలో పనిచేస్తూ వస్తున్నారు.మా



శాసనసభ్యుల సహకారంతో కూటమి ప్రభుత్వం మాకు ఇచ్చిన ఈ పదవులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు.నేను టిడిపి పార్టీ నుండి డైరెక్టా నియమించటం.జరిగిందన్నారు.మాపై నమ్మకం ఉంచి పదవులు ఇచ్చిన ప్రభుత్వ విధి విధానాలకు కట్టుబడి మా వంతుగా కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.13 డైరెక్టర్లుగా నియమించారని మేమందరం ఈరోజు ప్రమాణ స్వీకారం చేశామని తెలిపారు

# రైతాంగానికి భరోసాగారాజ ముద్రతో పట్టాదారి పాస్ పుస్తకాల పంపిణీ

**-జనసేన పార్టీపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్‌గెడ్డం బుజ్జి**

పాయకరావుపేట,(అక్షర విజేత):ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నూతనంగా చేపట్టిన రాజ ముద్రతో పట్టాదారి పాస్ పుస్తకాల పంపిణీ రైతన్నకి భరోసా కానున్నదని జనసేన పార్టీ పేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్‌గెడ్డం బుజ్జి అన్నారు.మండలంలోని గుంటపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగాజనసేన పార్టీనియోజకవర్గం



ఇంచార్జి గెడ్డం బుజ్జిగ్రామ సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు సహా కూటమి నాయకులతో కలిసి ఆ గ్రామంలోని 20 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు,కూటమి పార్టీల నాయకులు కక్కలశ్రీను,సుంకర సూరిబాబు,వీఆర్వో కోటేశ్వర రావు సహా రైతులు పాల్గొన్నారు.



# తప్పులను సవరించి పాస్ పుస్తకాలు అందించాలి

**- కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి రాములు డిమాండ్**

అక్షర విజేత మెంటాడ: గతంలో జరిగిన రీ సర్వే భూములకు సంబంధించి అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు గత ఐదు రోజుల నుంచి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రైతులుపనులు మానుకొని పంపిణీ చేసిన పాసు పుస్తకాలను ఆనందంగా అందుకున్న రైతులు పాసు పుస్తకాలను పరిశీలించగా తప్పులు విపరీతంగా ఉన్నాయి. మంగళవారం మెంటాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాకోటి రాములు మాట్లాడుతూ మండలంలో 17 గ్రామాలలో రీ సర్వే నిర్వహించారు. 16 గ్రామాలలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. పంపిణీ పుస్తకాలలో పాసుబుక్ ఒకటి,అందులో ఫోటో వేరొకరిది, ఉన్న భూమి కంటే పాసు పుస్తకాలలో తక్కువ భూమి ఉన్నట్లు నమోదు కావడం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పులుగుమ్మిలో రీ సర్వే జరిగినా పాస్ పుస్తకాలు పంపిణీ జరగలేదు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్ రావుకువినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేత రెడ్డి రాజు అప్పలనాయుడు, పూర్ణాన అప్పలనాయుడు, చుక్క అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## ముందుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

**కేక్ కట్ చేసి ఆప్యాయంగా చర్చించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.**

అక్షర విజేత జీలుగుమిల్లిఏలూరు జిల్లా పోలవరం మండలంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అధికారిక పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టుకు విచ్చేసిన ముఖ్యమంత్రివర్యులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా, ఆత్మీయంగా స్వాగతం పలికారు.పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి తో కలిసి పోలవరం ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమగ్రంగా పరిశీలించారు. అనంతరం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రాజెక్టు పురోగతి, సమస్యలు, భవిష్యత్



కార్యాచరణపై ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సమీక్ష సమావేశం అనంతరం రేపు జరగనున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కేక్ కట్ చేసి ఆప్యాయంగా ముచ్చటించారు.ముఖ్యమంత్రి గారు స్వయంగా ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్‌కి ఘన స్వాగతం పలికిన పోలవరంఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లిఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లోముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఏలూరు జిల్లా పోలవరం పర్యటనలో భాగంగా పోలవరం నియోజకవర్గానికి విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ కి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘన



స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గూటాల గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూడా పాల్గొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు, ప్రాంత సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం పోలవరం నియోజకవర్గ అభివృద్ధి అంశాలు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా పోలవరం ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, ఉపాధి అవకాశాలు, యువతకు ఉద్యోగ అవకాశాలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్, జిల్లా కార్యదర్శి కరాటం సాయి, పోలవరం మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని, కొయ్యలగూడెం మండల ప్రెసిడెంట్ తోట రవి,ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఏవి, మొగళ్ళ హరిబాబు, అయ్యప్ప, మామిడిపల్లి స్వాతి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో జనసైనికులు, అభిమానులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీకి సంపూర్ణ మద్దత్తు ఇచ్చిన రాష్ట్ర ఎరుకల సేవా సంఘం

**ఉద్యమ ఉదృతం కి సహకారం ఇస్తూ వెన్నెటే ఉంటాం**

**అని స్పష్టికరణ జేఏ సి నాయకులు సి రంగన్న**

**యెమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో నాలుగవ రోజుకి చేరిన దీక్షలు**



అక్షర విజేత ఎమ్మిగనూరు:ఎమ్మిగనూరు జిల్లా కావాలని స్థానిక ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో నాలుగవ రోజుకి దీక్షలు చేరిన తరుణం లో రాష్ట్ర ఎరుకల సేవా సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎరుకల సూరి గారు మరియు సభ్యులతో కలిసి దీక్షలో కూర్చున్న ఉద్యమకారులకు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపి జేఏసీ కి సంపూర్ణ మద్దత్తు ప్రకటించరు. ఎమ్మిగనూరు జిల్లా సాధన ఉద్యమం లో మా సహకారం ఉంటుంది అని ప్రభుత్వం తక్షణమే కమిటీ వేసి జిల్లా అర్హతలు పరిశీలన చేయాలనీ తెలిపారు. మౌలిక వసతులు భౌగోళిక వనరులు సమృద్ధిగా ఉండే ప్రాంతం ఎమ్మిగనూరు కావున ఎమ్మిగనూరు జిల్లాగా ప్రకటిస్తే ఐదు నియోజకవర్గాలు కూడా అభివృద్ధి తప్పకుండా జరుగుతాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉద్యమం ఉధృతంకి మా సహకారం ఎప్పుడూ ఉంటుందని సూరి తెలిపారు. జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య లు మాట్లాడు తూ జిల్లా ప్రకటన పై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు అని ఏ నియోజకవర్గం జిల్లా అయినా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రంగయ్య రాజేష్ చార్లెస్ చిన్ని ప్రసాద్ మరియు ఎరుకల సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# టౌన్ ఏరియా హాస్పిటల్ నందు బసవ తారకం ఇండో అమెరికన్ ఇన్స్టిట్యూట్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్

## -ఆరోగ్యం అవగాహన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి







అక్షర విజేత ఎమ్మిగనూరు:ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ కాలనీలో ఉన్న ఏరియా హాస్పిటల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన స్క్రీనింగ్ మరియు ఆరోగ్య అవగాహన శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరం ద్వారా ఎమ్మిగనూరు మండలం మరియు పట్టణానికి చెందిన మొత్తం 200 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 8 మందికి క్యాన్సర్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వారికి అవసరమైన తదుపరి వైద్యం కోసం మార్గనిర్దేశం చేయబడింది.ఈ వైద్య శిబిరం రేపు గోనెగండ్ల మరియు నందవరం మండలాలకు చెందిన ప్రజల కోసం కూడా కొనసాగించబడనుంది.ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ముందస్తు గుర్తింపు ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీ లక్ష్మణ్, డాక్టర్ రేణుక, డాక్టర్ మాన్విత, డాక్టర్ జ్యోతి, డాక్టర్ హరీష్, డాక్టర్ అబ్దుల్, డాక్టర్ సౌమ్య తదితర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ఏఎంసీ చైర్మన్, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# హోంమంత్రి సొంత నిధులతో పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ హర్షణీయం జనసేన పార్టీ పేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి

పాయకరావుపేట,(అక్షర విజేత) :రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తన సొంత నిధులతో పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ హర్షనీయమనిజనసేన పార్టీ పేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన కూటమి పార్టీ శ్రేణులతో కలిసిమండలంలోనిగుంటపల్లి గ్రామంలో గల 42 మంది విద్యార్థులకు సైకిళ్ళనుఅందచేశారు.ఈ సందర్భంగాజనసేన పార్టీ నియోజకవర్గఇన్చార్జి గెడ్డం బుజ్జి మాట్లాడుతూపాఠశాల విద్యార్థుల సౌలభ్యం కోసం హోం మంత్రి అనిత సొంత నిధులతో అందజేసిన సైక్లిళ్ళను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో గుంటపల్లి సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు,విశాఖ అనకాపల్లి ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గా రావు, సుంకర సూరిబాబు, కక్కల శ్రీను,రెడ్డి, పాఠశాల అభివృద్ధికమిటీ చైర్మన్ నాగం సీతారామమూర్తి, ప్రధానోపాధ్యాయులు జి.రామారావు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ వర్ధంతి నుంచి లోకేశ్ జన్మదినం వరకు జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

చిలకలూరిపేట అక్షర విజేత లి సంక్రాంతి ముగిసిన వెంటనే ప్రారంభమయ్యే పోటీలతో రైతులు, ప్రజలకు సంతోషం, ఉత్సాహం.లి స్థానిక గోల్కోండ గార్డెన్స్ లో ఎడ్ల పోటీల నిర్వహణ పనులు ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.తెలుగువారి ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి (జనవరి 18) నుంచి, భవిష్యత్ నాయకుడు మంత్రి నారాలోకేశ్ జన్మదినం (జనవరి 23) వరకు చిలకలూరిపేటలో జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్టు మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఎడ్ల పోటీలతో రైతులకు, ప్రజలకు ఎనలేని ఆనందం..ఉత్సాహంబుధవారం ఆయన ఎడ్ల బలప్రదర్శన పోటీల ఏర్పాట్ల పనుల్ని ప్రారంభించి, మీడియాతో మాట్లాడారు. చిలకలూరిపేటలోని స్థానిక గోల్కోండ గార్డెన్స్ లో పాలపళ్ల సైజు నుంచి సీనియర్ విభాగం వరకు ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సంక్రాంతి పండుగ అనంతరం రైతులు అమితంగా ఇష్టపడే ఎడ్ల పోటీల పండుగ ప్రారంభంతో వారికి ఎనలేని ఆనందం, ఉత్సాహం



లభిస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో విశేష అనుభవమున్న సాంబశివరావు పర్యవేక్షణలో పోటీలు ఘనంగా నిర్వహించ నున్నట్టు తెలిపారు. పశువులు, ముఖ్యంగా ఒంగోలు జాతి ఎడ్ల పోషణపై రైతులకు ఆసక్తి పెంచేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జిడిసిసి మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ



అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పోటీల నిర్వాహకులు సాంబశివరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు , టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, కంచర్ల శ్రీనివాసరావు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐనాపూర్ గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా

## -సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ

కొమురవెల్లి,జనవరి08( ెసిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామ నూతన సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ బుధవారం గ్రామ ప్రజలను కలిసి అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఐనాపూర్ గ్రామంలో సమస్యల పరిష్కారానికి ప్రతి గల్లి గల్లి తిరుగుతూ ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ఇంటిచుట్టుపక్కల చెత్త చేదారం లేకుండా చూసుకోవాలని,పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని,విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచుకోవాలని వచ్చేది ఎండాకాలం కాబట్టి నీటిని పొదుపుగా వాడుకోవాలని,నీటి సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అలాగే డ్రైనేజ్,సిసి రోడ్లు,వీధిలైట్లు మంజూరు చేపిస్తానని తెలుపుతూ పాఠశాలలో మౌలిక వసతుల గురించి అడిగి మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని ప్రభుత్వ బడులను బలోపేతం చేసే విధంగా బడిబాట



కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ బాల్ నర్సయ్య,ఉప సర్పంచ్ మల్లం శ్రీనివాస్,వార్డు సభ్యులు వేముల అంజయ్య,గనెబోయిన మౌనిక శివ,మల్లం మానస స్వామి,పిన్నింటి రేఖ రత్నం,దొమ్మాట అజిత్ రెడ్డి,మొగుల ప్రశాంత్,లంబ సంధ్య శ్రీకాంత్,దండు శ్రీనివాస్,దండు రవీందర్,కొమ్ము కవిత రాములు,ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,తదితరులు పాల్గొన్నారు.



# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



చిలకలూరిపేట అక్షర విజేత ప్రభుత్వం నుంచి అనారోగ్య బాధితులకు మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి మంగళవారం లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు అందజేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి 28 మందికి రూ.17.80 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని స్వయంగా అందించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మిన్పూర్ గ్రామ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## - నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి-

## -: గ్రామ నాయి బ్రాహ్మణ నూతన అధ్యక్షులు మొగులయ్య

పుల్కల్ (ప్రతిని ది)నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ మంగళవారం నాడు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం, పుల్కల్ మండల అధ్యక్షుడు హరీష్ కుమార్, మండల ప్రెసిడెంట్ శంకర్ నాయి,మరియు కోశాధికారి రాజు వీరి ఆధ్వర్యంలో, సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం, మిన్పూర్, గ్రామంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, నాయి బ్రాహ్మణ మినుపూరు గ్రామ అధ్యక్షుడిగా, మొగులయ్య, ఉపాధ్యక్షులు మనయ్యా, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి లింగయ్య ముఖ్య సలహా దారులు మొగులయ్య ఎన్నుకోబడినారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు, వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, జిల్లా కోశాధికారి సత్తయ్య, మరియు మండల అధ్యక్షులు హరీష్ కుమార్, నాయి, బ్రాహ్మణ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయి, కోశాధికారి రాజు, ఉప కోశాధికారి అంజయ్య, సలహాదారులు శేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వివిధ మండల నాయకులు పాల్గొనడం జరిగింది.....

# సొంత నిధులతో గుంతల మయమైన రోడ్డుకు మరమ్మత్తులు

రాయికోడ్ 07జనవరి)సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామ నూతన సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పాటిల్ గత కొన్ని సంవత్సరాలుగా గుంతల మయమై ప్రయాణానికి అనువుగా లేని రోడ్డును గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి తన సొంత నిధులతో గుంతలను పూడ్చడం జరిగింది.ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు పై ప్రయాణం నరక ప్రాయంగా ఉండేదని ఇప్పుడు నూతన సర్పంచ్ రోడ్డు ను బాగు చేయడతో హర్షం వ్యక్తం చేశారు. మహబూబ్ పాటిల్ మాట్లాడుతూ గ్రామస్థులు తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అన్నింటిని నెరవేర్చుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భీంరావ్ పటేల్,శంకర్ హాసన్ పటేల్,మల్లేశం, భూమన్న, మౌలాన్ సాబ్, జహీర్, ప్రవీణ్, యేసప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్

నాగల్ గిద్ద)నాగల్ గిద్ధ మండల పరిధిలోని ఎర్రబోగూడ గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ షిండే రాజా బాయి మనోహర్ రావు పటేల్, జ్ఞానోబారావు పటేల్, నాగల్ గిద్ధ మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్వామిదాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో సీసీ సంగయ్య, గంగమ్మ, కమలమ్మ, సుశీలమ్మ, సాయమ్మ, పరమ్మ, లక్ష్మి, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి మహిళ మృతి



జోగిపేట) ఆందోల్ మండలం సంగుపేట గ్రామ శివారులో బుధవారం గ్రానైట్ రాయితో వెళ్తున్న ట్రాక్టర్ కిందపడి మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది మృతురాలు శంకరంపేట గ్రామస్తులు వడ్డే పోచమ్మ రాములు 40 సంవత్సరాలు ఉన్నట్లు తెలిపారు శంకరంపేట్ నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న క్రమంలో అందోల్ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న స్పీడ్ బ్రేక్ ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో టైరు కింద పడి మృతి చెందినట్లు మృతురాలు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం పెద్ద శంకరంపేట్ వడ్డే పోచమ్మ రాములుసంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు విచారం చేసి నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించారు.

# పింఛన్ డబ్బు కోసం స్నేహితుడినే హత్య చేసిన వ్యక్తి అరెస్ట్





మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం బీసీ కాలనీలో జరిగిన హత్య ఘటనలో హత్య చేసిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మీడియా సమావేశంలో డీఎస్పీ నాగరాజు వెల్లడించిన వివరాల మేరకు.. తర్లుపాడు మండలానికి చెందిన జయంపు కృష్ణ , బేస్తవారిపేట మండలం మోక్షగుండం గ్రామానికి చెందిన చిన్న రంగయ్య బీసీ కాలనీలో ఆరు నెలలుగా కలసి నివాసం ఉంటున్నారని వీరికి నా అనే వాళ్ళు ఎవరూ లేరని వీరు గొర్రెల మాంసం విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నారని డీఎస్పీ తెలిపారు. ఈ క్రమంలో చిన్న రంగయ్య సంపాదించుకొని వచ్చే డబ్బుతో ఇంటిలో బియ్యం సరుకులు తినడానికి తీసుకొచ్చేవాడు...ఇటీవల జయంపు కృష్ణకు వచ్చిన పెన్షన్ డబ్బుతో రూ.4000 ఇంటిలో కావాల్సిన సరుకులు తీసుకురావాలని చిన్న రంగయ్య చెప్పగా అందుకు కృష్ణ అంగీకరించకపోవడంతో ఆగ్రహం చెందిన చిన్న రంగయ్య, కృష్ణతో గొడవపడి కృష్ణ నిద్రిస్తున్న సమయంలో మాంసం నరికే కత్తితో దాడి చేసి హతమార్చినట్లుగా డీఎస్పీ వెల్లడించారు. నిందితుడు హత్య చేసిన తర్వాత పరారయ్యాడని స్థానికులు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టులో ప్రవేశపెడుతున్నట్లు డీఎస్పీ నాగరాజు తెలిపారు...ఈ సమావేశంలో కంభం సి.ఐ మల్లికార్జున.బేస్తవారిపేట ఎస్ ఐ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు

## తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. ?

ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలంటే పెట్టుబడులను ఆకర్షించాల్సి ఉందన్నారు. అనేక కంపెనీలు పోటీపడి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థిక రాజధాని విశాఖే కాబట్టి ఇక్కడ అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని అన్నారు. అలాగే ఇక్కడ పెద్ద ఎత్తున ఐటి కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని

ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం అని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం అని లోకేశ్ స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అందుకే పనుల్లో వేగం పెంచామని, అభివృద్ధిలో దూసుకు పోతున్నామని తెలిపారు. ఎపిని అగ్రభాగాన నిలబెట్టే క్రమంలో రాజీపడబోమని స్పష్టం చేశారు.

## జాడి మల్కాపూర్,పర్వతాపూర్, పాఠశాలలు తనిఖీ చేసిన జిల్లా అధికారుల బృందం తనిఖీ.



(పెన్ గన్ మొగుడం పల్లి) జాడి మల్కాపూర్ మరియు పర్వతపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం జిల్లా పరిశీలన బృందం జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, యం,డి వాహబోదీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు అకస్మాత్తుగా వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనశీ, టాయిలెట్స్ ,పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు, తరగతి టీ ఎల్ ఎమ్,ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి, విద్యార్థులకు సామర్థ్యాల ఆధారంగా మరియు టీచర్ హ్యాండ్ బుక్ ఉపయోగిస్తూ బోధించాలని, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది.వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాండు , ఆనంద్ ,పాఠశాల ఉపాధ్యాయులు కిషన్ పాల్గొనడం జరిగింది.

## జనగామ అధికారులకు సిద్దిపేట జిల్లా కేజీకేఎస్ నాయకుల వినతి

చేర్యాల,జనవరి08(

);సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రాంతంలో ఉన్న కల్లుగీత కార్మికులకు సేఫ్టీకిట్లను వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్,అలాగే జనగామ బీసీ కార్పొరేషన్ అధికారి లక్ష్మీనరసింహారావు కు కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు సిద్దిపేట జిల్లా కమిటి అధ్వర్యంలో బుధవారం వినతి పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చేర్యాల,మద్దూరు,కొమురవెల్లి,ధూల్మిట్ట మండలాలలోనీ కల్లు గీత కార్మికులకు సేఫ్టీ కిట్ల వాడకంపై శిక్షణ పూర్తిచేసి ఐదు నెలలు గడుస్తున్న కానీ ఇంతవరకు కల్లు గీత కార్మికులకు సేఫ్టీ కిట్ల పంపిణీ చేయలేదని,ఇప్పటికైన గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే సంబంధిత శాఖ అధికారులు వెంటనే సేఫ్టీ కిట్లను చేర్యాల ప్రాంతంలోని కల్లు గీత కార్మికులకు పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్,జనగామ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య,చేర్యాల మండల అధ్యక్ష,కార్యదర్శులు అనగొని నర్సింలు,ఆకుల కనకయ్య,మద్దూరు మండల అధ్యక్షులు పోతుగంటి లింగం,కొమురవెల్లి మండల అద్యక్ష,కార్యదర్శులు తాళ్ళపల్లి రాజు,గణబోయిన నర్సింలు,దుల్మిట్ట మండల అధ్యక్షులు కోల సత్తయ్య,నాయకులు తాళ్ళపల్లి కనకయ్య,నాచగొని శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

## ‘ది రాజాసాబ్‘ టికెట్ ధర భారీగా పెంపు..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తాజా చిత్రం ‘ది రాజాసాబ్’ సినిమా ప్రీమియర్లు రేపు సాయంత్రం పడనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రీమియర్ షోలకు, టికెట్ ధరల పెంపుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపు సాయంత్రం 6 గంటలకు ప్రీమియర్ షోలు పడతాయి.ప్రీమియర్ షోలకు టికెట్ ధర రూ. 1000గా ఫిక్స్ చేశారు. రేపు సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చారు. జనవరి 9 నుంచి మొదటి 10 రోజులు టికెట్ రేట్లు పెంచుకోవచ్చు. సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధరపై రూ.150, మల్టీప్లెక్సుల్లో టికెట్ పై రూ.200 వరకూ పెంచుకునేలా ప్రభుత్వం అనుమతిచ్చింది. దీంతో సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధర రూ.350 - రూ.400, మల్టీప్లెక్సుల్లో టికెట్ ధర రూ.450 -550 వరకూ ఉండనున్నాయి. రోజుకు 5 షోలు వేసుకోవడానికి కూడా పర్మిషన్ ఇచ్చారు.మారుతి డైరెక్షన్‌లో వస్తున్న ఈ హారర్ ఫాంటసీ కామెడీలో ప్రభాస్‌కు జోడీగా మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ నటిస్తున్నారు. సంజయ్ దత్ కీలక రోల్‌లో కనిపిస్తారు. తమన్ మ్యూజిక్ అందించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో టీజీ విశ్వప్రసాద్ దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

## నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్



ఝురాసంగం) వాజేడు మండల పరిధిలోని ధర్మవరం(కొరకల్ ) గ్రామంలో బుధవారం తోట గోవర్ధన్. సరస్వతి దంపతుల కుమార్తె సంజన పుష్పాలంకరణ వేడుకలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గార తిరుపతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంతు. మండల కోశాధికారి పానెం సురేష్ మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ బొల్లె కృష్ణార్జునరావు గగ్గూరి అశోక్ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎర్లోలా సర్వేష్ తదితరులు పాల్గొన్నారు

## ‘ఐబొమ్మ’ రవి బెయిల్ పిటిషన్ కొట్టివేత

ఐబొమ్మ రవికి నాంపల్లి కోర్టులో చ్చుదురైంది. బెయిల్ కోసం ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన కోర్టు.. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను తోసిపుచ్చింది. సినిమా పైరసీ వెబ్ సైట్ ‘ఐబొమ్మ’ వ్యవహారంలో సైట్ నిర్వాహకుడు ఇమంది రవిని అరెస్టు చేసిన పోలీసులు.. సైబర్ క్రైమ్ చట్టాల కింద ఐదు కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం జైలులో ఉన్న రవి బెయిల్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు.ఈ పిటిషన్ విచారణ సందర్భంగా రవిపై నమోదైన కేసులు ప్రస్తుతం విచారణ దశలో ఉన్నాయని పోలీసులు కోర్టుకు వెల్లడించారు. రవికి విదేశాల్లో పౌరసత్వం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బెయిల్ మంజూరు చేస్తే రవి విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని తెలిపారు. దీంతో న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

## చిరు, ప్రభాస్ సినిమాల నిర్మాతలకు హైకోర్టులో ఊరట..

సంక్రాంతి బరిలో నిలిచిన ‘ది రాజాసాబ్‘, ‘మన శంకరవరప్రసాద్ గారు‘ చిత్రాల నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ రేట్ల పెంపుదలపై నిర్మాతలు చేసుకున్న వినతిని పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శిని హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది.ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో ‘ది రాజాసాబ్‘ జనవరి 9న, చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ‘మన శంకరవరప్రసాద్ గారు‘ జనవరి 12న విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోల కోసం నిర్మాతలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుని, హైకోర్టును ఆశ్రయించారు.దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్, టికెట్ రేట్ల పెంపును నిరాకరిస్తూ గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు ‘పుష్ప-2‘, ‘ఓజీ‘, ‘అఖండ2‘, ‘గేమ్ ఛేంజర్‘ వంటి చిత్రాలకు మాత్రమే వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ రెండు సంక్రాంతి చిత్రాలకు ఆ తీర్పు వర్తించదని తేల్చిచెప్పడంతో నిర్మాతలకు ఊరట లభించినట్లైంది.

## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్..

ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. ఈరోజు మరో ముగ్గురు కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్పొరేటర్లు ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదివరకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మీ, జి. చంద్రకళ, డి. సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకూ లాభమేనని, మిగులు నీటిని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో నిల్వ చేసుకోవచ్చని సూచించారు.కృష్ణా నదిలో నీళ్లు తక్కువగా ఉండటంతో పైన ప్రాజెక్టులు కడితే నష్టమని, కానీ గోదావరి డెల్టాను కాపాడుకుని కృష్ణా-గోదావరి అనుసంధానం చేస్తే ఇబ్బంది ఉండదని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై కొందరు చేస్తున్న వ్యాఖ్యల్లో అర్థం లేదని, అబద్ధాలను వందసార్లు చెబితే నిజమవుతుందని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.పోలవరం ఆలస్యంపై గత వైసీపీ ప్రభుత్వాన్ని చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వం వల్లే 6-7 ఏళ్లు ఆలస్యమైందని, డయాఫ్రం వాల్ పాడైందని ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పిన తర్వాతే వాళ్లకు తెలిసిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా డయాఫ్రం వాల్ కడుతున్నామని, ఫిబ్రవరి 15లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ అక్రమాలపై దర్యాప్తు జరుగుతోందని, కానీ దర్యాప్తు పేరుతో కాలయాపన చేసుకుంటూ పోతే, పనులు పూర్తి చేయడానికి చాలా కాలం పడుతుందని చెప్పారు. అనుమతులు లేని ప్రాజెక్టులకు రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టారని... ఎన్జీటీకి రూ. 100 కోట్ల జరిమానా కట్టారని దుయ్యబట్టారు.

## ఇకపై పోటీ చేయను..

ఏపీ బీజేపీ సీనియర్ నేత, కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు సంచలన ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని ఆయన ప్రకటించారు. రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఎప్పుడో అనుకున్నానని, కానీ అందరూ కోరుకోవడంతో పాటు బలవంతం చేయడంతోనే 2024 ఎన్నికల్లో పోటీ చేశానని ఆయన అన్నారు. అనూహ్యంగా ఎవరూ ఊహించని విధంగా భారీ మెజారిటీతో విజయం సాధించానని చెప్పారు.తాను కానీ, తన కుటుంబంలో, ఎవరూ కానీ ఇకపై ఎన్నికల్లో పోటీ చేయబోమని కామినేని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా మంచి పనులు చేసి, సమాజానికి ఉపయోగపడేలా పేరు తెచ్చుకుంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో... నియోజకవర్గంలో అక్రమాలు, అన్యాయాలు జరిగితే ఎవరినీ ఉపేక్షించబోమని కఠిన హెచ్చరిక కూడా చేశారు. ఎవరైనా తప్పు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.మరోవైపు, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు కామినేని శ్రీనివాసరావు మంచి సందేశం ఇచ్చారు. పండుగలో జూదాలు ఆడటం మానేసి, మన సంప్రదాయ క్రీడలే ఆడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ‘జూదాలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు’ అనే నినాదం కూడా ఇచ్చారు.

## కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి

ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది.ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధుల్లో, స్కూళ్లు, విద్యాసంస్థల చుట్టుపక్కల కుక్కలు సంచరించాల్సిన అవసరం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. వీధుల్లో సంచరించే ప్రతీ కుక్క మనుషులను కరవకపోవచ్చు కానీ రోడ్లపై అవి అడ్డదిడ్డంగా పరుగులు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మాత్రం ఉందని ధర్మాసనం పేర్కొంది.